ఢిల్లీకి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఢిల్లీకి బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాజీపేట, డిసెంబర్ 7: కాజీపేట ప్రాంత రైల్వే సమస్యల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, ఉద్యమకారులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, పార్టీ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్ మాట్లాడుతూ.. కాజీపేటలోని పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 9 న ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిని జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నామన్నారు. కాజీపేటలో ఏర్పాటు కానున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు 60%శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, రైల్వే స్టేడియంలో బస్టాండ్‌కు స్థలం కేటాయించాలని, స్టేషన్ రోడ్డులోని చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని, రైల్వేస్టేషన్ నుంచి బోడగుట్టకు పుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని నివేదించనున్నట్లు తెలిపారు. ఢిల్లీకి తరలివెళ్లిన వారిలో శిరుమల్ల దశరథం, గబ్బెట శ్రీనివాస్, హుస్సేన్, సుంచు అశోక్, అష్జల్, దువ్వ కనుకరాజు, బరిగెల వినయ్, రాబర్ట్, కొండ్ర శంకర్ ఉన్నారు.

అరుణాచలగిరికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 7 : ఈ నెల 15న పౌర్ణమి సందర్భంగా అరుణాచలగిరికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు నడిపిస్తున్నామని ఆర్ఎం విజయభాను తెలిపారు. 13న మధ్యాహ్నం 3 గంటలకు హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి బయలుదేరి 14న ఉదయం 6 గంటలకు కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం, ఒంటి గంటకు వెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం, సాయంత్రం అరుణాచలానికి చేరుకుంటుందన్నారు. 15న గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం అరుణాచలం నుంచి బయలుదేరి 16న ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠ దర్శనం, అనంతరం హనుమకొండ చేరుకుంటుందన్నారు. టికెట్ ధర పెద్దలకు రూ. 4,500, పిల్లలకు రూ. 3వేలు అని, భక్తులు ముందస్తుగా www.tgsrtcbus.in ద్వారా తమ టికెట్లను బుక్ చేసుకోవచ్చన్నారు. హనుమకొండ బస్‌స్టేషన్ లేదా సమీపంలోని ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలో కూడా టికెట్లు పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226056, 9014169807 సంప్రదించాలని ఆర్ఎం కోరారు.

ఏసీ బస్సుల టికెట్ చార్జీపై 10 శాతం రాయితీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 7 : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏసీ బస్సుల బేసిక్ టికెట్ చార్జీపై డిసెంబర్ నెల మొత్తం 10 శాతం రాయితీ అందిస్తున్నట్లు, ఈ ఆఫర్ లహరి ఏసీ స్లీపర్, ఏసీ సీటర్- స్లీపర్, రాజధాని బస్సులకు వర్తిస్తుందని వరంగల్ రీజియన్ మేనేజర్ విజయభాను తెలిపారు. సౌకర్యవంతమైన ప్రయాణాన్ని మరింత మందికి చేరువ చేయడం కోసం ఈ ఆఫర్ తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9959226056 సంప్రదించాలని కోరారు.

ముల్కనూరు సహకార సొసైటీ అధ్యక్షుడికి అవార్డు

అవార్డు తీసుకుంటున్న ముల్కనూరు సహకార సొసైటీ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి, డిసెంబర్ 7: ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో సహకార భారతి 8వ జాతీయ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సహకార భారతి మొదటి వర్కింగ్ ప్రెసిడెంట్ మహాదేవ్ హరి ఉపాఖ్య అన్నా సాహెబ్ గాడ్బొలే మెమోరియల్ అవార్డును ఇఫ్కో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యూఎస్ అవస్తీ చేతుల మీదుగా అందుకున్నారు. సహకార రంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు ప్రవీణ్‌రెడ్డి వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Urgently Required Junior lecturers for Biology and Physics and male warden for Shaheen Junior college at Mulugu X Road, Hanumakonda. Contact Ph: 8374999474.
NTW-326564

SKY ASSOCIATES- WANTED

★Area collection executives, Telecallers,Experience is not required Locations: warangal, Narsampet,wardhannapeta, thorrur,parkal , mulugu,Ghanpur,-Cont 9491465729
NTW-000

WANTED

★ Wanted Assistant Doctors, Accountants, Front office Executive, Insurance Executives CCTV manager, supervisor House keeping Security officer, Lift Boys for a reputed Hospthal Cont: 7337222112, 7337313271.
NTW-14629.

WANTED

★ Wanted senior Business Development manager with Hospital Experience for a Reputed hospital, cont: 9347483888.
NTW-14917

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

WANTED

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

పాత ఠాణా.. కావాలి దవాఖాన

- 12 ఏళ్లుగా నిరుపయోగంగా మడికొండ పాత పీఎస్ భవనం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- వినియోగంలోకి తేవాలంటున్న స్థానికులు
- పట్టించుకోని పోలీసు ఉన్నతాధికారులు

వినియోగంలో లేని పాత పోలీస్‌స్టేషన్ భవనం

మడికొండ, డిసెంబర్ 7 : మడికొండ పాత పోలీస్ స్టేషన్ భవనం 12 ఏళ్లుగా వృథాగానే ఉంటోంది. నిజాం కాలంలో నిర్మించిన ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. గ్రామం నడిబొడ్డున ఉండడంతో ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను స్థానికులు కోరుతున్నారు. హైదరాబాద్-హనుమకొండ ప్రధాన రహదారికి అనుకుని నిర్మించిన భవనంలోకి పోలీస్ స్టేషన్‌ను మార్చినప్పటి నుంచి ఈ భవనం ఖాళీగానే ఉంటున్నది. సువిశాల స్థలం కలిగి ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. గ్రేటర్ పరిధి విస్తరిస్తుండడంతో నగరానికి స్వాగత తోరణంలా మడికొండ రూపుదిద్దుకుంటున్నది. ఇప్పటికే మడికొండ శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ ఏరియా, టెక్స్‌టైల్, ఐటీ పార్కు, విద్యా సంస్థలు ఏర్పాటు కావడంతో ఉపాధి కోసం వలస వచ్చే కార్మికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. దీంతో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భవనాన్ని ప్రజలకు ఉపయోగపడేలా పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

2012లో నూతన భవనంలోకి..

పాత పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరడంతో హనుమకొండ-హైదరాబాద్ ప్రధాన రహదారికి అనుకొని నూతన భవనం నిర్మించారు. గ్రామం మధ్య నుంచి 2012 డిసెంబర్ 8న కొత్త భవనంలోకి స్టేషన్‌ను తరలించారు. గ్రామం నడిబొడ్డున ఉన్న ఈ పాత భవనాన్ని ఆధునీకరించి ప్రభుత్వ దవాఖాన ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులను స్థానికులు పలుమార్లు కలిసి విన్నవించారు. అప్పటి సీపీ సుధీర్‌బాబు ఈ భవనాన్ని పరిశీలించి ట్రాఫిక్ కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయన బదిలీ తర్వాత వచ్చిన ఏ పోలీస్ అధికారి కూడా ఆ దిశ గా అడుగులు వేయలేదు. మడికొండ పాత పోలీస్ స్టేషన్ భవనానికి గొప్ప చరిత్ర ఉంది. నిజాం కాలంలో ఏర్పాటు చేసిన ఈ ఠాణా ప్రజలకు అనేక సేవలు అందించింది. గ్రామం నడిబొడ్డున ఉండ డం వల్ల ప్రజలకు ఎల్లవేళలా రక్షణగా నిలిచింది. ఆనాడు ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగాలఘన్‌పూర్, ధర్మసాగర్, న్యూశాయంపేట, మల్కాపూర్ తదితర ప్రాంతాలు ఉండేవి. కాలక్రమేణా ఆయా ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లు ఏర్పడ్డాయి. 2012 డిసెంబర్ 7 వరకు నిత్యం కళకళలాడిన ఈ భవనం ప్రస్తుతం వెలవెలబోతోంది.

దవాఖాన ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు..

పాత పోలీస్ స్టేషన్ భవనంలో హాస్పిటల్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. రైతులు, నిరుపేదలు, ఆర్థిక స్థోమత లేని వారికి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉన్నతాధికారులతో మాట్లాడి భవనాన్ని ఆధునీకరించి, ప్రజల సౌకర్యార్థం దవాఖానను ఏర్పాటు చేయాలి.

– నర్మెట భిక్షపతి, మడికొండ

బిడ్డకు జన్మనిచ్చిన మహిళకు బ్రెయిన్‌డెడ్

అవయవదానం చేసిన కుటుంబసభ్యులు

శ్రీనిత (ఫైల్)

కాజీపేట, డిసెంబర్ 7 : కాజీపేట పట్టణం 47వ డివిజన్ బాపూజీనగర్‌కు చెందిన వశపాక శ్రీనిత (23) బ్రెయిన్‌డెడ్ కావడంతో కుటుంబ సభ్యులు అవయవదానం చేసి మరో నలుగురికి జీవం పోశారు. వారం రోజుల క్రితం శ్రీనిత ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తర్వాత ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు నగరంలోని ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ దవాఖానకు తరలించారు. ఆమె పరిస్థితి పూర్తిగా క్షీణించింది. ఈ నేపథ్యంలో వైద్యులు శ్రీనిత శరీరం వైద్యానికి సహకరించడం లేదని, ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించారు. దీంతో కుటుంబ సభ్యులతో పాటు తల్లిదండ్రులు ఆశ- భిక్షపతి, భర్త అనిల్ చర్చించుకుని అవయవదానానికి అంగీకరించారు. దీంతో వైద్యులు ఆమె కళ్లు, లివర్, కిడ్నీలు సేకరించుకున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నడికూడ, డిసెంబర్ 7 : మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి రాజిరెడ్డి, హింగె రాజేశ్వర్ రావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. అలాగే బోగం లక్ష్మీభిక్షపతి దంపతుల పుత్రుడు రామ్ నారాయణ-స్రవంతి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 31 మంది డిబార్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 7 : కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 31 మంది విద్యార్థులను మాల్‌ప్రాక్టీసు కింద బుక్ చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి తిరుమలాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో ఆదిలాబాద్ జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో 26 మంది, ఖమ్మం జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ముగ్గురు, వరంగల్ జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లో ఇద్దరు ఉన్నారని, వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

ఎంపికైన మహిళా టెన్నిస్ టీం

ఇంటర్ యూనివర్సిటీ మహిళా టెన్నిస్ టీం ఎంపిక

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 7 : బెంగళూరు మణిపాల్ యూనివర్సిటీలో ఈ నెల 9 వరకు జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్(మహిళా) టీంను ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వెంకయ్య తెలిపారు. వీరిలో వరంగల్ కిట్స్ నుంచి ప్రేదిప్త దేబ్రమాన్, కే మేఘన, యూనివర్సిటీ వ్యాయామ కళాశాల నుంచి బీ భూమిక, ఏ అఖిల ఉన్నారని, వీరికి మేనేజర్‌గా బొల్లికుంట వాగ్దేవి కాలేజీ వ్యాయామ అధ్యాపకుడు రవీందర్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

గట్టు మల్లన్న హుండీ లెక్కింపు

వేలేరు, డిసెంబర్ 7 : మల్లికుదుర్ల గట్టు మల్లికార్జునస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని అధికారులు శనివారం లెక్కించారు. వరంగల్ డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకుడు అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన లెక్కింపులో 3 నెలల ఆదాయం రూ.2,14,931 సమకూరినట్లు ఈవో అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. హుండీ ద్వారా రూ.43,436, టికెట్ల విక్రయం ద్వారా రూ.1,71,495 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకుడు మహేశ్‌శర్మ, సిబ్బంది సాంబరాజు, యాదగిరి, సాయిమల్లు నరేశ్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే శంకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి'

హనుమకొండ చౌరస్తా : మాట్లాడుతున్న మధుసూదన్‌రావు

హనుమకొండ చౌరస్తా/కమలాపూర్/ నయీంనగర్/ ఐనవోలు, డిసెంబర్ 7 : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పేరాల మధుసూదన్‌రావు డి మాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని భావిస్తే ప్రజలు బుద్ధిచెబుతారని, ఎమ్మెల్యే పదవిలో ఉండి నీచంగా మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థను దిగజారుస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ ప్రభాకర్‌రావు, తక్కళ్లపల్లి సోమేశ్వర్‌రావు, కోశాధికారి సిద్ధూరి స్వామిరావు పాల్గొన్నారు. వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్యే శంకర్‌పై వెలమ సంఘం నాయకులు కమలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, పుల్లూరి శ్రీనివాసరావు, వర్ధినేని రవీందర్‌రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకర్ తన మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేయూ జంక్షన్‌లో కాకతీయ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అధ్యక్షుడు ఎర్రబెల్లి లక్ష్మణ్‌రావు, కార్యదర్శి వెల్ది శ్రీనివాసరావు, తక్కళ్లపల్లి బుచ్చిబాబు, ముత్తినేని రాజేశ్వర్‌రావు, పేరాల సురేందర్‌రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పంథిని పద్మనాయక వెలమ సంఘం ప్రతినిధులు ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పిన్నింటి అమరేందర్‌రావు, కరిమిల్ల పూర్ణచందర్‌రావు, అర్వనపల్లి శ్రీరాం భూపాల్‌రావు, పిన్నింటి లక్ష్మణ్‌రావు, పిన్నింటి రవీందర్‌రావు, పిన్నింటి కిషన్‌రావు, పిన్నింటి దేవేందర్‌రావు, లింగారావు పాల్గొన్నారు.

పురాతన శాసనాలు వారసత్వ సంపద

కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 7 : పురాతన శాసనాలు జాతి ఆస్తి, వారసత్వ సంపద అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేయూ సెనేట్ హాల్‌లో నిర్వహించిన 3 రోజుల '49వ ఎపిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక కాంగ్రెస్, 43వ ప్లేస్ నేమ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక కాంగ్రెస్' సంయుక్త సమావేశం శనివారం ప్రారంభమైంది. ఎపిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా జనరల్ ప్రెసిడెంట్ ఎస్ స్వామినాథన్ జనరల్ ప్రెసిడెంట్ హోదాలో ప్రసంగించారు. శాసనాల్లో ఆనాటి రాజకీయ, సామజిక, ఆర్థిక, సాంస్కృతిక సమాచారం నిక్షిప్తం అయి ఉంటుందన్నారు, రాష్ట్రకూటులు, పల్లవులు, చోళులు, పాండ్యరాజులు, హోయసాలలు, కాకతీయుల రాజకీయ, ఆర్థిక, సామాజిక విషయాలు శాసనాల ద్వారానే వెలుగులోకి వచ్చాయన్నారు. భూ సంస్కరణలు ఆనాడే ఉన్నట్లు గ్రహించొచ్చని, తమిళ శాసనాలు చాలా ధ్వంసమైపోయాయని, యువ విద్యార్థులు 'ఎపిగ్రఫీ'పై దృష్టి పెట్టాలన్నారు. శాసనాలను భద్రపరచాలని, అవి ముందుతరాలకు మార్గదర్శనం కావాలని, దేవాలయాల్లో ఎన్నో శాసనాలు బయటపడ్డాయన్నారు. డీన్ ఆచార్య మనోహర్ పాల్గొన్నారు.

భద్రకాళీ చెరువు మట్టి తరలిస్తే చర్యలు : కలెక్టర్

హనుమకొండ, డిసెంబర్ 7 : ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండా భద్రకాళీ చెరువులోని మట్టి తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య హెచ్చరించారు. భద్రకాళీ చెరువు పూడికతీత పనులపై ఇరిగేషన్, కుడా, జీడబ్ల్యూఎంసీ, రెవెన్యూ, పోలీస్, మైన్స్ అండ్ జియాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, గ్రౌండ్ వాటర్, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ బాధ్యులతో కలెక్టర్ శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పూడికతీత పనులన్నీ లైన్ డిపార్ట్‌మెంట్ల పర్యవేక్షణలో జరుగుతున్నాయన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. చెరువులో మట్టి తవ్వతున్న సందర్భంలో ఏమైనా పురాతన విగ్రహాలు లభిస్తే ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు చెబుతామన్నారు. మట్టి అవసరం ఉన్నవారు ఇరిగేషన్ శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ బదిలీ

కొత్త ఏసీపీగా సతీశ్‌బాబు నియామకం

సుబేదారి, డిసెంబర్ 7 : పరకాల ఏసీపీ ఈ కిశోర్‌కుమార్ బదిలీ అయ్యారు. ఆయనను డీజీపీ కార్యాలయానికి బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, పరకాల కొత్త ఏసీపీగా మామునూరు పీటీసీలో పని చేస్తున్న డీఎస్పీ సతీశ్‌బాబును నియమించారు.

మెడికల్ స్టోర్లలో తనిఖీలు

కాజీపేట, డిసెంబర్ 7 : కాజీపేట పట్టణంలోని పలు మెడికల్ స్టోర్లలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ శనివారం తనిఖీలు నిర్వహించారు. మందుల రిజిష్టర్, అమ్మిన డ్రగ్స్ బిల్లులు, డ్రగ్స్‌ను పరిశీలించారు. సక్రమంగా అన్ని రికార్డులు మెయింటన్ చేయాలని హెచ్చరించారు. తనిఖీల్లో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

భద్రకాళీ ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

కాజీపేట/వరంగల్/శాయంపేట, డిసెంబర్ 7 : కాజీపేట 61వ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ట్యాంక్‌బాండ్‌పై సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వ్యవస్థాపకుడు బోళ్ల వాణీ-కుమారస్వామి దంపతుల ఆధ్వర్యంలో శ్రీవల్లీ, దేవసేన సమేత-సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణాన్ని వేద బ్రాహ్మణులు పండిత్ సూర్జిత్‌రామ్, ఆంజనేయ ప్రసాద్ శర్మ శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కాజీపేట రైల్వే దేవాలయ సముదాయంలోని హరిహర పుత్ర ధర్మశాస్త్ర ఆలయం, శ్వేతార్క మూలగణపతి ఆలయంలో కూడా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. అయ్యప్ప కన్నెస్వాములు పెద్ద సంఖ్యలో పాల కావడులతో ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఉడితల శ్రీనివాస్‌శర్మ, జాగర్లపుడి శ్రీనివాస్‌శర్మ వేద మంత్రోచ్చరణల నడుమ కల్యాణం వైభంగా జరిపిరించారు. ప్రసిద్ధ భద్రకాళీ ఆలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఈవో శేషుభారతి పాల్గొన్నారు. శాయంపేటలోని వేంకటేశ్వర శివ మార్కండేయ ఆలయంలో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు నిర్వహించారు. అర్చకుడు మార్త రాజ్‌కుమార్ వేద మంత్రోచ్చారణల మధ్య నాగేంద్రస్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు.

కాజీపేట : పాల కావడిలతో వెళ్తున్న అయ్యప్పస్వాములు

శాయంపేట : షష్టి పూజలో పాల్గొన్న భక్తులు

లంచం తీసుకున్నా.. ఇచ్చినా నేరమే..

సీపీ అంబర్ కిశోర్ ఝా

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ఇస్తున్న సీపీ

సుబేదారి, డిసెంబర్ 7 : లంచం తీసుకున్నా, ఇచ్చినా నేరమేనని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న అవినీతి వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు శనివారం సీపీ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ వరంగల్ రేంజ్ అధికారి సాంబయ్య పాల్గొన్నారు.

అవినీతి అధికారిపై ఫిర్యాదు చేసిన బాధితుడికి సన్మానం..

అవినీతి అధికారిపై ఏసీబీకి ఫిర్యాదు చేసి, కోర్టులో సాక్ష్యం చెప్పిన బాధితుడికి సీపీ సన్మానం చేశారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌కు చెందిన బాలె వీరభద్రం అదే జిల్లాలో లంచం అడిగిన అధికారిని ఏసీబీకి పట్టించాడు. ఈ కేసులో వీరభద్రం కోర్టులో సాక్ష్యం చెప్పడంతో ఆ అధికారికి ఏడాది శిక్ష పడింది. ఈ సందర్భంగా అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వీరభద్రంను సన్మానించారు. కార్యక్రమంలో వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఇన్‌స్పెక్టర్ సాట్ల రాజు ఉన్నారు.

దివ్యాంగులపై వివక్ష తొలగించాలి : ఎంపీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ కావ్య

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 7 : సమాజంలో మానసిక దివ్యాంగులపై వివక్షను తొలగించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. అంతర్జాతీయ మానసిక దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రం, కడియం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ వద్ద మానసిక దివ్యాంగుల నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి నృత్యం చేసి సందడి చేశారు. మానసిక దివ్యాంగులు మానసికంగా, శారీరకంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని, అలాంటి వారిని హేళన చేయడం సరికాదన్నారు.

'ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలి'

వేలేరు, డిసెంబర్ 7 : మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీని రద్దు చేయాలని కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కమ్మగొని ప్రభాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీవో విమలకు వినతిపత్రం సమర్పించారు. బీసీ కులానికి చెందిన తనను ఎస్సీ సామాజికవర్గం తరపున ఇందిరమ్మ కమిటీలో చేర్చారని తెలిపారు. ఇందిరమ్మ కమిటీలో తన పేరును ఎస్సీ సామాజిక వర్గం కింద చేర్చడంతో కొంతమంది సోషల్ మీడియాలో తనను ట్రోల్స్ చేస్తున్నట్లు చెప్పారు. ఇది తన పరువుకు భంగం కలిగించేలా ఉందని, నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారన్నారు. వెంటనే అధికారులు స్పందించి